RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 297 పేజీలు - 08 సోమవారం 21 సెప్టెంబర్ 2026


## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# ప్రతి ఇంటా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి



ప్రకృతితో మమేకమైన అభివృద్ధికే భవిష్యత్తు

గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు అడుగులు పడాలి

అభివృద్ధి ఆగకూడదు.. పర్యావరణానికి గాయం చేయకూడదు

బెంగళూరులో 'ది ఎర్త్ సెంటర్' ప్రారంభంలో సీఎం చంద్రబాబు

చంద్రబాబుకు మరో నగరం నిర్మించే అవకాశం: కర్ణాటక సీఎం డీకే

**తొలి అక్షరం/బెంగళూరు, సెప్టెంబర్ 20:** ప్రకృతికి ప్రాధాన్యమిస్తూ భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఇల్లూ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కేంద్రం కావాలని, అప్పుడే సాధారణ విద్యుత్ ఉత్పత్తిపై భారం తగ్గనుందని అన్నారు. ఆదివారం బెంగళూరులోని వైట్ ఫీల్డ్‌లో సంపూర్ణ పర్యావరణానికి అనుకూలమైన విస్టా స్పేసెస్ ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్మించిన 'ది ఎర్త్ సెంటర్' భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో కలిసి ఎర్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. ప్రకృతి, సాంకేతికత, ఆధునిక పని వాతావరణాన్ని సమన్వయం చేస్తూ ది ఎర్త్ సెంటర్‌ను నిర్మించారు. సుస్థిర నిర్మాణం, ప్రకృతి అనుసంధానం, రీ సైకిల్ చేసిన పదార్థాల వినియోగం వంటి అంశాలకు ఈ భవనంలో ప్రాధాన్యం ఇచ్చారు. ఈ భవనం ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీఎం చంద్రబాబు మిగతా2లో...




## ఓటు హక్కు తొలగింపుపై సుప్రీంకోర్టులో కీలక గణాంకాలు


● పశ్చిమ బెంగాల్‌లో 38.2 లక్షల అప్పీళ్లలో 22.2 లక్షలు తొలగించిన ఓటర్లవే ● విచారణ పూర్తయిన కేసుల్లో 93 శాతం ఓటర్లను తిరిగి జాబితాలో చేర్చిన ట్రిబ్యునళ్లు : కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ సెప్టెంబర్ 20:** పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సందర్భంగా తొలగించిన ఓటర్లలో 82 శాతం మంది తమ పేర్లను తిరిగి చేర్చాలని అప్పీల్ చేసినట్టు కేంద్ర ఎన్నికల సంఘం.. సుప్రీంకోర్టుకు తెలిపింది. ఎన్నికల జాబితా నుంచి పేర్ల తొలగింపు, తిరిగి చేర్పు ప్రక్రియపై కొనసాగుతున్న న్యాయపరమైన పరిశీలనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఎన్నికల సంఘం సమర్పించిన గణాంకాల ప్రకారం.. ప్రత్యేక ట్రైబ్యునళ్ల ముందు మొత్తం 38.2 లక్షల అప్పీళ్లు దాఖలయ్యాయి. వీటిలో 22.2 లక్షల అప్పీళ్లు ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన నిర్ణయాలకు వ్యతిరేకంగా దాఖలైనవే. సవరణ ప్రక్రియలో తొలగించి విచారణకు ఉంచిన 27 లక్షల మంది ఓటర్లతో పోలిస్తే ఇది సుమారు 82 శాతానికి సమానం. మరోవైపు, ఓటర్లను జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ కనీసం 16.1 లక్షల అప్పీళ్లు దాఖలయ్యాయి. ఈ అప్పీళ్లను మిగతా2లో...

## అద్వానీ, జైశంకర్‌కు 'సర్' నోటీసులు

ఎన్నికల కమిషనర్ సంధు, ఆర్మీ మాజీ చీఫ్ ద్వివేది, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు కూడా

జాబితాలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఎంపీ సిబల్ తదితర ప్రముఖులు




## దళితుల భూమి ఒక్క అంగుళం తీసుకోం

దళిత, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌దే...

ఆ భూములకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాం

విషప్రచారాన్ని నమ్మొద్దు : రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 20:** దళిత, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దళితులకు సంబంధించిన అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోబోదని భరోసా ఇచ్చారు. దళితుల భూములకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ రక్షణ కల్పిస్తోందని తెలిపారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిగతా2లో...

## ఫామ్‌హౌస్‌ల్లో రేవ్ పార్టీలు, డ్రగ్స్ దందాలు

● అజీజ్‌నగర్ అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు

● కేటీఆర్ లీజు డ్రామాలు, బినామీ ఆస్తుల బాగోతం

● కాంగ్రెస్ క్షేత్రస్థాయి పర్యటనలు..రాజకీయ ఉద్రిక్తతలు




**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 20:** తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలో ఫామ్‌హౌస్‌ల సంస్కృతి విపరీతంగా పెరిగిపోయిందని, అజీజ్‌నగర్‌లోని పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో అనేక అక్రమాలు, రేవ్ పార్టీలు జరిగాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 'ఫామ్‌హౌస్ ఫైల్స్' నడుస్తున్నాయని, రంగనాయక సాగర్ నుంచి మొదలుపెట్టి ఎర్రవెల్లి, జన్వాడ, అజీజ్ నగర్ వరకు ఉన్న ఫామ్‌హౌస్‌ల బాగోతాలను ప్రజల మిగతా2లో...




## ఫాంహౌస్ ఏమైనా టూరిస్ట్ కేంద్రమా?: మంత్రి బండి

## కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన చేస్తోంది: హరీష్‌రావు



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 20:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు. యాదాద్రి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా

మిగతా2లో...

## నేడు పిఠాపురానికి డిప్యూటీ సీఎం పవన్

- 1500 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రేపు కాకినాడలో జనసేన ఎన్నికల సన్నాహక సమావేశం




## నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 20:** తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఆదివారం కొడంగల్‌లో నిర్వహించిన 'పాంచజన్య

మిగతా2లో...

# ప్రతి ఇంటా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. నగరాలు పూర్తిగా కాంక్రీట్‌మయంగా మారాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే విధానం వస్తోందన్నారు. కాంక్రీట్ జంగిల్స్ నుంచి పర్యావరణహిత నిర్మాణాల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు అడుగులు వేయాలని సూచించారు. భావితరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అభివృద్ధి సాగాలని స్పష్టం చేశారు. **పర్యావరణ సమస్యలను అధిగమిద్దాం** వాతావరణ మార్పులతో కలిగే దుష్పరిణామాలు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్య కాదని, ఇప్పటికే మన ముందున్న సవాల్ అని చంద్రబాబు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. భవన నిర్మాణాల్లో నెట్ జీరో విధానాన్ని అవలంబించాలని, సోలార్ విద్యుత్తుకు ప్రాధాన్యమివ్వాలని, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. చెత్తను కంపోస్టుగా మార్చడంతోపాటు రీయూజ్ విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని చెప్పారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ది ఎర్త్ సెంటర్ నిర్మాణం జరిగిందని కొనియాడారు. ఇలాంటి పర్యావరణహిత భవనాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. దశాబ్దాలుగా నగరాల అభివృద్ధి గ్రే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా సాగిందని... ఇకపై గ్రీన్ గ్రోత్, సర్క్యులర్ గ్రోత్, రీజనరేటివ్ గ్రోత్ విధానాలు అవసరమని సూచించారు. స్వచ్ఛమైన విద్యుత్తును ఉత్పత్తి చేసుకునేలా భవనాలను రూపొందించాలని సూచించారు. ప్రతి ఇంటి పైకప్పును ఒక పవర్ ప్లాంట్‌గా మార్చవచ్చని, ప్రతి నీటి చుక్కను తిరిగి వినియోగించుకోవచ్చని, ప్రతి వ్యర్థ ప్రవాహాన్ని ఒక వనరుగా మార్చుకోవచ్చన్నారు. నీటిని, నేలను కాపాడటం అంటే సంపదను సృష్టించడమేనన్నారు. వ్యవసాయంలో జీరో బడ్జెట్ నేచరుల్ ఫార్మింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని, ఇదే స్ఫూర్తిని పట్టణాభివృద్ధిలోనూ అవసరమని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ 'ది ఎర్త్ సెంటర్' ప్రాజెక్టును రూపొందించిన రఘువీర్ వీరమాచినేని, ప్రవీణ్‌కుమార్, విస్టా స్పేసెస్ బృందం, వెంకరమణన్ అసోసియేట్స్ ప్రతినిధుల్ని చంద్రబాబు అభినందించారు. **అమరావతి ల్యాండ్ పూలింగ్ అద్భుతం: డీకే ప్రశంసలు** మరావతిలో అమలుచేసిన ల్యాండ్ పూలింగ్ స్కీంపై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ప్రశంసల వర్షం కురిపించారు. ది ఎర్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటకలో వివిధ ప్రాంతాల అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని, కొత్త నగరాలు, కొత్త ప్రాంతాల అభివృద్ధికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ ప్రస్థానంలో ఎదురయ్యే ఇబ్బందులకు చంద్రబాబు అమలుచేసిన ల్యాండ్ పూలింగ్ స్కీం మార్గనిర్దేశం చేసిందన్నారు. ల్యాండ్ పూలింగ్‌ను చంద్రబాబే తొలిసారి అమలుచేశారని ప్రశంసించారు. ఈ విధానాన్ని చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. అభివృద్ధిలో భూములిచ్చిన వారిని భాగస్వాములను చేయడమనేది చాలా మంచి ఆలోచనగా పేర్కొన్నారు. చంద్రబాబు ముందుచూపు, నిబద్ధత కలిగిన నేత అని కొనియాడారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబుదే కీలక భూమిక అన్నారు. మరో అందమైన అమరావతి నగరం నిర్మించే అవకాశం ఆయనకు దక్కిందన్నారు. బెంగళూరు పరిధి దాటి అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ 1.4 కోట్ల మంది జనాభా ఉంటే... 1.3 కోట్ల వాహనాలు ఉన్నాయని చెప్పారు. ఇక్కడి రోడ్లను మరింత బలోపేతం చేయాల్సి ఉందన్నారు. దక్షిణ భారత్‌లో మేధస్సుకు కొదవలేదన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో దక్షిణాది కీలకమన్నారు. సంపూర్ణ పర్యావరణానికి అనుకూలమైన భవన నిర్మాణానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. విస్టా స్పేసెస్ జాయింట్ ఎండీ రఘువీర్ వీరమాచనేని, శ్వేత, రవికుమార్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# దళితుల భూమి ఒక్క అంగుళం తీసుకోం

(మొదటి పేజీ తరువాయి)

పేదలు, దళితులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నో చారిత్రాత్మక మైన నిర్ణయాలను తీసుకుందని గుర్తు చేశారు. భూ సంస్కరణలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా భూమిలేని దళితులకు భూములిచ్చి ఆ భూమిపై హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాల భూపంపిణీ, సుమారు రెండు లక్షల ఎకరాల పోడు భూములపై గిరిజనులకు హక్కులు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని తెలిపారు. **భూమిలేని పేదలకు హక్కులు కల్పించాం** భూమిలేని పేదలకు భూమి, హక్కులు లేని వారికి హక్కులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని స్పష్టం చేశారు. దళిత, గిరిజనుల భూ హక్కులను కాపాడుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తామంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించారని విమర్శించారు. 'దళితులకు సంబంధించిన ఒక అంగుళం భూమి కూడా ప్రభుత్వం లాక్కోదు. మీ భూమిని తీసుకునే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో మీరు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది' మంత్రి భరోసా ఇచ్చారు. భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను ప్రజల భూములను లాక్కోవడానికి చేస్తున్న చర్యలుగా చూడటం సరికాదని స్పష్టం చేశారు. భూములపై ప్రజలకు ఉన్న హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూ వివాదాలను పరిష్కరించడం, భూ హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. భూముల రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను గుర్తించి దళితులకు, గిరిజనులకు హక్కులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల ప్రాంతంలోని 15 రెవెన్యూ గ్రామాల్లో, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం చూపించామని వివరించారు. భూమిపై హక్కులు కల్పించడం ద్వారా వారికి ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దళితుల భూముల విషయంలో కొంతమంది దొరలు కావాలనే భయాందోళనలు సృష్టిస్తూ... విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ఫామ్‌హౌస్‌ల్లో రేవ్ పార్టీలు, డ్రగ్స్ దందాలు

(మొదటి పేజీ తరువాయి)

ముందుంచు తున్నామని తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ నేతలు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో పర్యటించి, ఫామ్‌హౌస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అజీజ్‌నగర్‌లోని ఆ ఫామ్‌హౌస్ అసైన్డ్ భూమి అని, 111 జీఓ పరిధిలో ఉన్న ఆ భూమిలో ఫామ్‌హౌస్ కట్టుకునే అధికారం రోహిత్ రెడ్డికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. కేటీఆర్ తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరోజు ఆగర్భ శ్రీమంతులం అంటారని, మరొక రోజు తమకు హైదరాబాద్‌లో ఇల్లు కూడా లేదని డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కేటీఆర్.. సత్యం రామలింగరాజు కంపెనీ భూముల్లో ఫామ్‌హౌస్ కట్టుకున్నారని, నార్సింగిలో ఉంటున్నానని చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో ఈగల్ ఫోర్స్ దాడులు చేసి ఏం జరిగిందో అందరికీ తెలుసని, అమెరికాలో చదువుకుని వచ్చి కేటీఆర్ తెలంగాణలో నేర్పిన సంప్రదాయం ఇదేనా అని ప్రశ్నించారు. ఈ ఏడాది మార్చిలో పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో పోలీసులు జరిపిన తనిఖీల్లో డ్రగ్స్ వ్యవహారం బట్టబయలైందని తెలిపారు. అక్కడ పోలీసులు తనిఖీలు నిర్వహించిన సమయంలో డ్రగ్స్ తాగినట్టు తేలిందని, పైలట్ రోహిత్ రెడ్డి తమ్ముడు రితేష్ రెడ్డి అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాకు చెందిన కేదార్ అనే వ్యక్తికి రూ.25 లక్షలు చెల్లించారని ఆరోపించారు. ఆ తర్వాత ఆ కేదార్ 2025లో దుబాయ్‌లో డ్రగ్ ఓవర్ డోస్‌తో మరణించాడని తెలిపారు. నార్త్ ఇండియాకు చెందిన ఆ వ్యక్తులతో వారికి ఉన్న సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లను డ్రగ్స్, రేవ్ పార్టీలకు అడ్డాలుగా మార్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ తన ఫామ్‌హౌస్‌ను ప్రదీప్ రెడ్డి పేరు మీద రాయించి, ఆ భూములను తన భార్య, అత్త కుటుంబ సభ్యుల పేర్ల మీద మార్చుకున్నారని ఆరోపించారు. ఫామ్‌హౌస్ దందాల అసలు బాగోతం తెలంగాణ ప్రజలకు తెలియాలనే తాము క్షేత్రస్థాయి పర్యటనలకు వచ్చామని స్పష్టం చేశారు. ప్రజాధనాన్ని దోచుకుని ఫామ్‌హౌస్‌ల పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరించిన బీఆర్ఎస్ నాయకుల అసలు బండారం త్వరలోనే ప్రజల ముందు పూర్తిగా బయటపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు. **మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ వద్ద పోలీసుల బందోబస్తు** షాబాద్ మండలం మద్దూర్ గ్రామ శివారులోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ వద్ద పోలీసులు ఆదివారం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు అక్కడికి వస్తారన్న సమాచారంతో ఇన్‌స్పెక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో పోలీసులు ఫామ్‌హౌస్ వద్ద భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీసులు అక్కడే విధులు నిర్వహించారు. అయితే ఈ సమయంలో కాంగ్రెస్ నేతలు ఎవరూ అక్కడికి రాకపోవడంతో పోలీసులు తిరిగి షాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు.

# ఫాంహౌస్ ఏమైనా టూరిస్ట్ కేంద్రమా?: మంత్రి బండి

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 20:** కాంగ్రెస్ నేతలు కెసిఆర్ ఫాంహౌస్ భూముల సందర్శనకు వెళ్లడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. "ఫాంహౌస్ ఏమైనా టూరిస్ట్ కేంద్రమా?.. అధికార పార్టీ నేతలు అక్కడికి వెళ్లడమేంది?.. ప్రైవేట్ వ్యక్తుల భూముల్లోకి వెళ్లే అధికారం కాంగ్రెస్ నేతలకు ఎవరిచ్చారు?.. పాంహౌస్‌లో సర్కార్ భూములుంటే తక్షణమే వాటిని స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది.. ఆ విషయాన్ని వదిలేసి ఈ రాజకీయ డ్రామాలేంది?" అని మండి పడ్డారు. కెసిఆర్ కుటుంబం, బిఆర్ఎస్ నేతలు రూ.లక్ష కోట్ల భూదోపిడీ చేసినట్లు ఆధారాలుంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు భయపడి కాంగ్రెస్ పార్టీ అనర్హత కేసులో స్టే కోసం సుప్రీంకోర్టుకు వెళ్లిందని ఎద్దేవా చేశారు. ఉప ఎన్నికలొస్తే కాంగ్రెస్‌ను రాజకీయ ఆదివారం మధ్యాహ్నం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి ట్రైసైకిల్స్, ఫాగ్ మిషన్స్ అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కరీంనగర్‌లో చెత్త సేకరణ కోసం ప్రతి డివిజన్‌కు ఒక ట్రై సైకిల్‌ను మున్సిపల్ సిబ్బందికి అందజేస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ఫాగ్ మిషన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నా మన్నారు. రూ.17 కోట్లతో బయోమైనింగ్ పనులకు టెండర్లు మొదలు కాబోతున్నాయన్నారు. రూ.80 యూసీఎఫ్ నిధులతో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పనులు చేపట్టబోతున్నామన్నారు. 16 కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్ మెంట్ పనులను ప్రారంభించబోతున్నామన్నారు. కాంగ్రెస్ నేతల ఫాంహౌజ్ సందర్శన పెద్ద జోక్ అని అన్నారు. ప్రైవేట్ భూములను సందర్శించడానికి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులకు అధికారం ఎక్కడిదన్నారు. ఫాంహౌస్‌లో ప్రభుత్వ భూములుంటే అధికారులను పంపి స్వాధీనం చేసుకోవాలని, వాటికి సంబంధించిన ఆధారాలను సిఎం బయటపెట్టాలన్నారు. 22ఏ జాబితాతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు 22ఏను తమకు అనుకూలంగా వాడుకున్నారన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ సుప్రీంకోర్టుకు వెళ్లిందన్నారు. ఉప ఎన్నికలో పోటీ బిజెపి, బిఆర్ఎస్ మధ్యనే ఉంటుందన్నారు. కాంగ్రెస్‌ను జనం అసహ్యించుకుంటున్నారన్నారు. దానం నాగేందర్ తనను తాను ఖైరతాబాద్ వినాయకుడితో పోల్చుకోవడం ఆశ్చర్యమన్నారు. వినాయుడిని చివర్లో నిమజ్జనం చేస్తారనే విషయాన్ని దానం నాగేందర్ గుర్తుంచుకొని జాగ్రత్త పడితే మంచిదన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను రాజకీయ నిమజ్జనం చేయడం తథ్యమన్నారు.

## ఓటు హక్కు తొలగింపుపై సుప్రీంకోర్టులో కీలక గణాంకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరు దాఖలు చేశారనే విషయాన్ని ఎన్నికల సంఘం స్పష్టంగా వెల్లడించలేదు. **విచారణ పూర్తయిన కేసుల్లో 93 శాతం చేర్పులు** మొత్తం 38.2 లక్షల అప్పీళ్లలో సుమారు 1.2 లక్షల కేసులను మాత్రమే అప్పటికి ట్రైబ్యునళ్లు పరిష్కరించాయి. అంటే మొత్తం అప్పీళ్లలో 3.1 శాతం కేసులపై మాత్రమే నిర్ణయం వెలువడింది. ఏప్రిల్‌లో ట్రైబ్యునళ్లు అప్పీళ్ల విచారణ ప్రారంభించాయి. కోర్టుకు సమర్పించిన అనుబంధ గణాంకాల ప్రకారం.. విచారణ పూర్తయిన అప్పీళ్లలో 93 శాతం కేసుల్లో ఓటర్లను తిరిగి ఎన్నికల జాబితాలో చేర్చారు. **లక్షలాది ఓటర్లపై సవరణ ప్రభావం** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టారు. ఫిబ్రవరిలో విడుదలైన తుది జాబితాలో తొలుత 61 లక్షలకుపైగా ఓటర్ల పేర్లు చేర్చబడలేదు. అనంతరం అనుబంధ జాబితాలు, విచారణ ప్రక్రియ ద్వారా సుమారు 60 లక్షల అనుమానాస్పద, పెండింగ్ కేసులను పరిశీలించే ప్రక్రియ కొనసాగింది. ఏప్రిల్ 6 నాటికి సుమారు 91 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడ్డాయని నివేదికలు పేర్కొన్నాయి. ఇది సవరణ ప్రారంభానికి ముందు ఉన్న పశ్చిమ బెంగాల్ మొత్తం ఓటర్ల సంఖ్యలో దాదాపు 11.9 శాతం. దేశవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో తొలగింపుల ప్రభావం ఎన్నికల ఫలితాలపై పడిందా అనే అంశంపైనా పలు విశ్లేషణలు వెలువడ్డాయి.

## అద్వానీ, జైశంకర్‌కు 'సర్' నోటీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 20:** దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా ఎన్నికల సంఘం పలువురు పౌరులతో పాటు ప్రముఖుల పేర్లను ఎడాపెడా తొలగించడం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడటం ప్రధాన లక్ష్యంగా 'సర్' నిర్వహించాల్సి ఉండగా, అది పూర్తిగా దారితప్పుతున్నట్టు కనిపిస్తున్నది. తాజాగా సాక్షాత్తూ ఎన్నికల కమిషనర్ ఎస్ఎస్ సంధు, కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్, ఆయన భార్య క్యోకో జైశంకర్, బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీకి 'సర్' నోటీసులు జారీ అయ్యాయి. వీరు కాక, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, అతని కుటుంబ సభ్యులు, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్, అతని కుటుంబం, ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, అతని భార్య, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి రంజన దేశాయ్, కుటుంబ సభ్యులు, ఎంపీ కపిల్ సిబల్, కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా ఈ జాబితాలో ఉన్నారు. వీరు కాక ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్, అతని కుటుంబ సభ్యులు, అద్వానీ కుమార్తె ప్రతిభా అద్వానీకి కూడా ఈసీ ఇప్పటికే నోటీసులు అందజేసింది. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ప్రకాశ్ రాజ్, ఎంపీ రాఘవ్ చద్దా, న్యూఢిల్లీ ఎంపీ బాన్సురి స్వరాజ్, బీజేపీ ఢిల్లీ మాజీ అధ్యక్షుడు వీరేంద్ర కుమార్ సచ్‌దేవా తదితరులకు నోటీసులు జారీ అవ్వడం వివాదాస్పదమైంది.

## నేడు పిఠాపురానికి డిప్యూటీ సీఎం పవన్

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 20:** కేరళంలో చికిత్స అనంతరం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గానికి రానున్నారు. సోమ, మంగళవారాల్లో ఈ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించడంతో పాటు రూ.1500 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మంగళవారం పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానం ఆవరణలో నిర్వహించే బహిరంగ సభలో పవన్ ప్రసంగిస్తారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన చేస్తోంది: హరీష్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు.

## నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత

(మొదటి పేజీ తరువాయి)

సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.."నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేడ్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు. ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే కోడంగల్ వచ్చానని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని, రాష్ట్రంలో విద్యా బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

## తెలంగాణలో 13 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు..

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 20:** తెలంగాణలో విద్యార్థులకు దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా అక్టోబర్ 10 నుంచి అక్టోబర్ 22 వరకు 13 రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. అక్టోబర్ 23న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ఈ సెలవులు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు వర్తిస్తాయి. సెలవులకు ముందు అక్టోబర్ 1 నుంచి 9 వరకు విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

## ఈ నెల 22 నుంచి రైతు రిజిస్ట్రేషన్..



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 20:** రాష్ట్రంలో రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడీ) ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించ నున్నారు. రైతులు తమ గ్రామాల్లో ఏర్పాటు చేసే శిబిరాలకు హాజరై రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. అగ్రిస్టాక్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతులకు పలు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపింది. విత్తనాలు, పత్తి, మొక్కజొన్న తదితర పంటల కొనుగోళ్లకు, ఎరువుల విక్రయాల కోసం, బ్యాంకుల ద్వారా రుణాల పొందేందుకు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సేవలు పొందేందుకురైతు ఐడీ ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. రైతు రిజిస్ట్రేషన్ కోసం రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, భూమి వివరాలు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ వంటి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రైతులు తమకు కేటాయించిన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఇఓ) వద్ద లేదా సంబంధిత సేవా కేంద్రంలో వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 22 నుంచి -30 వరకు గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఫార్మర్ ఐడీ నమోదు పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

# శ్రీ సౌభాగ్య సారీ కలెక్షన్ ప్రారంభం

**● వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 20:** రాఘవేంద్ర నగర్ లోని జాన్సన్ గ్రామర్ స్కూల్ కి వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సౌభాగ్య సారీ కలెక్షన్ వస్త్ర దుకాణాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులు వేముల సరిత, వస్తువుల స్రవంతి కి శుభాకాంక్షలు తెలిపారు. నూతన డిజైన్ చీరలు, ఫ్యాన్సీ సారీస్, వివిధ రకాలైన డిజైన్లతో ప్రజల అభిరుచులకు అనుగుణంగా అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జన్ శేఖర్, మేడల మల్లికార్జున గౌడ్, వేముల మారయ్య, నిర్వాహకులు సరిత, స్రవంతి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల జోలికొస్తే ఊచలు లెక్కించాల్సిందే

**- ప్రతి మహిళా నిర్భయంగా జీవించాలి**

**- ఆకతాయిలు,సైబర్ నేరగాళ్లపై నాన్-బెయిలబుల్ కేసులు**

**- గణేష్ సురక్ష సంకల్ప్-2026 తో ప్రతి మహిళకు పోలీస్ వ్యవస్థ అండ**

**- నాచారం పోలీస్ స్టేషన్ (ఎస్హెచ్ఓ) సీఐ కొత్తపల్లి ధనుంజయ**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు) ,సెప్టెంబరు20:** ఆకతాయిల ఆగడాలకు కాలం చెల్లింది మహిళలపై వేధింపులకు పాల్పడే ఆకతాయిలకు పోలీస్ స్టేషన్ తలుపులు కాదు నేరుగా జైలు తలుపులే తెరుచుకుం టాయి. ఆపదలో ఉండి మౌనంగా భరిస్తే వేధింపులు పెరుగుతాయి తిరగబడి డయల్ 100/112 నొక్కితే నేరస్థుల అటకడుతుంది అని నాచారం పోలీస్ స్టేషన్ (ఎస్హెచ్ఓ) సీఐ కొత్తపల్లి ధనుంజయ హెచ్చరించారు.గణేష్ సురక్ష సంకల్ప్- 2026 కార్యక్రమంలో భాగంగా నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్,కే.ఎల్.రెడ్డి నగర్లోగల వక్రతుండ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళల రక్షణ,అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సులో సీఐ ధనుంజయ, షీ టీమ్ ఎస్సై కమలాభాయి,ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్,రామ్మోహన్ పాల్గొని మహిళలకు భరోసానిచ్చారు.ఈ సందర్భంగా సీఐ ధనుంజయ మాట్లాడుతూ..మహిళలను రోడ్డుపై వేధించినా,ఫోన్లలో బెదిరించినా, సోషల్ మీడియాలో ఆకతాయి వేషాలు వేసినా ఒక్క క్షణం కూడా ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు.మహిళలకు రక్షణగా నాచారం పోలీసులు 24 గంటలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా నేరుగా మాకు చెప్పండి ఫిర్యాదు చేసిన వారి పేర్లు, వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతాం అని సిఐ భరోసా ఇచ్చారు.బస్సుల్లో,రద్దీ ప్రాంతాల్లో లేదా కళాశాలల వద్ద ఆకతాయిలు తోక జాడిస్తే వెంటనే డయల్ 100/112 కి కాల్ చేయండి అని తెలిపారు.కంటికి కనిపించకుండా సివిల్ దుస్తుల్లో ఉండే షీ టీమ్స్ నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకొని నిందితులను అదుపులోకి తీసుకుంటాయని అన్నారు.ప్రతి మహిళా తమ ఫోన్లలో అత్యవసర నంబర్లు ఉంచుకోవాలని సూచించారు. మహిళలపై వేధింపులకు పాల్పడే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని సిఐ హెచ్చరించారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే వీడియో కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో వక్రతుండ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ పెద్దలు,వందలాది మంది మహిళలు పాల్గొని పోలీసుల హెచ్చరికలకు, భరోసాకు హర్షం వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం

**- పోటీపడి లడ్డూ దక్కించుకున్న దంపతులు**

**- రూ.1.55 లక్షలు పలికిన సంజన మాలతి కాంప్లెక్స్ లడ్డూ**






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు) ,సెప్టెంబరు20:** ఉప్పల్ డివిజన్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీలోని సంజన మాలతి కాంప్లెక్స్ లో గణేష్ నిమజ్జన వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా,భక్తిశ్రద్ధల నడుమ ముగిశాయి. పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో అపార్ట్మెంట్ వాసులు,మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు.వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన లడ్డూ వేలం పాట అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది.హోరాహోరీగా జరిగిన ఈ వేలంలో దుగ్యాల రజిని,వేణుగోపాల్ రావు దంపతులు రూ. 1,55,001 చెల్లించి స్వామివారి దివ్య ప్రసాదమైన లడ్డూను దక్కించుకున్నారు. నిమజ్జనానికి ముందు స్వామివారికి ప్రత్యేక పూజలు,అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నిమజ్జన ఊరేగింపులో మహిళలు, పిల్లలు డప్పు చప్పుళ్లకు అనుగుణంగా ఆట పాటలతో తీన్మార్ డాన్సులు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో వైస్ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డి,సెక్రటరీ వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు పురుషోత్తం రావు,కృష్ణతో పాటు అపార్ట్మెంట్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# మందుబాబులపై కఠిన చర్యలు

**- మల్కాజ్‌గిరి ట్రాఫిక్ డీసీపీలు కె.రాహుల్ రెడ్డి(ఐపీఎస్ ),వి.శ్రీనివాసులు**

**- మల్కాజ్‌గిరిలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్20:** మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఉక్కుపాదం మోపుతూ,ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11 మంది వాహనదారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ట్రాఫిక్-1 డీసీపీ కె. రాహుల్ రెడ్డి,ఐపీఎస్,ట్రాఫిక్-11 డీసీపీ వి.శ్రీనివాసులు సంయుక్తంగా స్పందిస్తూ..మద్యం మత్తులో వాహనం నడిపి ఇతరుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. **విశేషాలు,కేసుల వివరాలు (13 సెప్టెంబర్ నుంచి 19 సెప్టెంబర్ వరకు:** వారం రోజుల పాటు సాగిన ఈ ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడిన 11 మందిపై కేసులు నమోదు చేసి, వారిని న్యాయస్థానం ముందు ప్రవేశపెడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.ద్విచక్ర వాహనదారులు 8 మంది,నాలుగు చక్రాల వాహనదారులు 2,భారీ వాహనం నడిపిన ఒకరు ఈ తనిఖీల్లో పట్టుబడ్డారు. పట్టుబడిన వారందరూ పురుషులేనని అధికారులు తెలిపారు. ఆల్కహాల్ మోతాదు: 10 మందికి రక్తంలో ఆల్కహాల్ మోతాదు 36 నుండి 200 ఎంజీ/100 ఎంఎల్ ఉండగా, ఒకరికి అత్యధికంగా 201 నుండి 300ఎంజీ/100 ఎంఎల్ వరకు ఉన్నట్లు నిర్ధారణ అయింది. **గడిచిన వారంలో కోర్టు కఠిన తీర్పులు:** గత వారంలో కోర్టులో విచారణకు వచ్చిన 111 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో న్యాయస్థానం తీవ్రమైన శిక్షలు విధించినట్లు డీసీపీలు తెలిపారు.జరిమానాతో పాటు ఇద్దరికి జైలు శిక్ష ఖరారైంది.19 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ శిక్షగా విధించబడింది అని చెప్పారు.మిగిలిన 90 మందికి జరిమానాలు విధించారు అని వారు అన్నారు. **కొత్త చట్టం - 10 ఏళ్ల జైలు శిక్షతో హెచ్చరిక:** మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణమై ఎవరైనా మరణిస్తే, ఇకపై దానిని కేవలం ప్రమాదంగా పరిగణించబోమని డీసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్,డీసీపీ వి. శ్రీనివాసులు స్పష్టం చేశారు. అటువంటి వారిపై నూతన చట్టం భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), 2023 లోని సెక్షన్ 105 (గ్రామ్య హత్యకు సమానమైన నేరం) కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు భారీ జరిమానా విధించబడుతుంది. మద్యం సేవించినప్పుడు డ్రైవింగ్ చేయకూడదని, సొంత వాహనాల స్థానంలో క్యాబ్‌లు లేదా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని, రోడ్డు భద్రతకు సహకరించాలని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ పస్తం), సెప్టెంబర్20:** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రుద్ర యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభమైన ఈ అన్నదానంలో స్థానిక భక్తులు, బాటసారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. పండుగ వేళ కేవలం ఆర్భాటాలకే పరిమితం కాకుండా, సేవా భావంతో ముందడుగు వేసి భక్తులకు ఆప్యాయంగా అన్నప్రసాదం అందించిన రుద్ర యూత్ సభ్యులను స్థానికులు, భక్తులు విశేషంగా అభినందించారు. స్వామివారి ఆశీస్సులతో భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని రుద్ర యూత్ ప్రతినిధులు తెలిపారు.

# సేవా నిరతికి నిదర్శనం

**● రుద్ర యూత్ ఆధ్వర్యంలో నితిన్ ఫౌండేషన్‌లో ఘనంగా అన్నదానం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ పస్తం),సెప్టెంబర్20:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నితిన్ ఫౌండేషన్ లో రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక బాధ్యతను చాటుతూ రుద్ర యూత్ సభ్యులు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ బృహత్తర కార్యక్రమం దాతల అమూల్యమైన సహకారంతో దిగ్విజయంగా పూర్తయింది.మానవ సేవే మాధవ సేవ అని నమ్మి, అన్నదానానికి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలిచిన దాతలు పస్తం సైదులు - సుశీల, చాకిలేల మణి రాజ్, కాల్పుల రామచంద్ర, అనుగంటి ప్రభాకర్, కటం లక్ష్మయ్యలు సమాజ శ్రేయస్సు కోసం ఉదార హృదయంతో ముందుకు వచ్చిన దాతలకు, అహర్నిశలు శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రుద్ర యూత్ సభ్యులకు స్థానిక ప్రజలు, పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వినాయక స్వామి వారి దివ్య ఆశీస్సులతో రుద్ర యూత్ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# మల్కాపురంలో కలకలం.. చెట్ల పొదల్లో మృతదేహం

**● వెల్డర్‌గా పనిచేస్తున్న అన్నవరపు నాగరాజు మృతిగా గుర్తింపు.**

**● మృతికి కారణాలపై పోలీసుల దర్యాప్తు.**

**● జీ. మన్మథ కుమార్ చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్**



**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 20:** చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామంలో చెట్ల పొదల్లో ఓ వ్యక్తి మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. మల్కాపురం వైన్స్ సమీపంలోని చెట్ల పొదల్లో ఆదివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఓ వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పెట్రోల్ మొబైల్2 సిబ్బంది సైదయ్య, హెచ్‌సీ1226, హెచ్‌జీ720 సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రాథమిక విచారణలో మృతుడు లిఅన్నవరపు నాగరాజు (35)లిగా గుర్తించారు. గుంటూరు జిల్లా తోట్లవల్లూరు మండలం కొమ్మనూరు గ్రామానికి చెందిన నాగరాజు వెల్డర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.మృతదేహం లభించిన ప్రదేశాన్ని పోలీసులు పరిశీలించి, అక్కడి పరిస్థితులపై వివరాలు సేకరించారు. నాగరాజు అక్కడికి ఎలా వచ్చారు? మృతి ఎలా సంభవించింది? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు ఇప్పటికీ స్పష్టంగా తెలియరాలేదని, దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ పోలీసులు తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు.



# హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

**- వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాద వితరణ**






**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 20:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని హ్యాండ్లూమ్ మార్కెట్ కాలనీలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయకుడి మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకుని ఆశీస్సులు పొందారు.అనంతరం భక్తులు, స్థానికులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ భక్తులకు సేవ చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్ పిల్లలమరి మధుసూదన్, హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు రాజేష్, రామకృష్ణ, నవీన్, భాస్కర్, రమాశంకర్, ఎస్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నృత్య ప్రదర్శన

**● భరతనాట్యం.. కూచిపూడితో అలరించనున్న నృత్య కళాకారులు ● చైతన్విక డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నృత్య గురువు సాయి ప్రియ శిక్షణలో ప్రత్యేక ప్రదర్శనలు**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 20:** నిజాంపేట్ గ్రామపంచాయతీ సమీపంలోని శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్నారు.చైతన్విక డాన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు నృత్య గురువు సాయి ప్రియ శిక్షణలో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.ఈ సందర్భంగా సాయి ప్రియ మాట్లాడుతూ.. భారతీయ సాంప్రదాయ నృత్య కళలను చిన్నారులకు పరిచయం చేసి, వారిలో కళాత్మక ప్రతిభను వెలికితీయడమే తమ లక్ష్యమన్నారు.యువత, చిన్నారుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె తెలిపారు.

# వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**- నిజాంపేట్ గ్రామపంచాయతీ పక్కన మహాగణపతికి ప్రత్యేక పూజలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబార్ సెప్టెంబర్ 20:** నిజాంపేట్ గ్రామపంచాయతీ పక్కన వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపతి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని, యువత ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర ఫార్చ్యూన్ అపార్ట్మెంట్స్‌లో గణపయ్య సందడి!

**పదేళ్లుగా వినాయక ప్రతిష్ఠ.. ప్రత్యేక హోమంతో ఘనంగా ఉత్సవాలు**

**అందరం ఒక్కటిగా.. కలిసిమెలిసి వేడుకలు నిర్వహిస్తున్నామన్న నిర్వాహకులు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబార్ సెప్టెంబర్ 20:** నిజాంపేట్ బండారి లెవెల్‌లోని వెంకటేశ్వర ఫార్చ్యూన్ అపార్ట్మెంట్స్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా అపార్ట్మెంట్‌లో వినాయకుడిని ప్రతిష్ఠిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా గణపయ్యకు ప్రత్యేకంగా హోమాన్ని నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.అపార్ట్మెంట్‌లోని కుటుంబాలన్నీ ఉమ్మడిగా పాల్గొని, కలిసిమెలిసి ఉత్సవాలను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఏడాది గణపయ్య ఉత్సవాలను అందరూ ఒక కుటుంబంలా కలిసి జరుపుకుంటున్నామని నిర్వాహకులు తెలిపారు.

# కులమతాలకు అతీతంగా గౌరీపుత్ర యూత్ అసోసియేషన్ అన్నదానం

**● చిన్న కొండూరులో భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు ● పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు, భక్తులు**





**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 20:** చిన్న కొండూరు గ్రామంలో గౌరీపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ వర్గాలకు చెందిన దాతలు తమవంతు సహకారం అందించి సేవాభావాన్ని చాటుకున్నారు. విగ్రహ దాతలు కడారి సత్యనారాయణలత, కడారి లింగస్వామిశ్వేత, లడ్డూ దాత మహ్మద్ మజీద్‌సబేరా కాగా, అన్నదాన కార్యక్రమానికి గరిశే లక్ష్మయ్యఆండాలు, గరిశే శ్రీనుశ్రీలత, సాయి కిరణ్ తదితరులు సహకారం అందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. భక్తులకు, గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పండుగలను జరుపుకోవడం ద్వారా గ్రామంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.గౌరీపుత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు, యువత సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలను గ్రామ ప్రజలు అభినందించారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమా? రామన్నపేట - పల్లెపహాడ్ రోడ్డు నరకానికి నిలువెత్తు నిదర్శనం!

**- తట్టెడు మట్టి పోయలేని ఆర్&బి అధికారులు, నిద్రపోతున్న కాంగ్రెస్ సర్కార్**



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 20:** ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి రామన్నపేట - పల్లెపహాడ్ ప్రధాన రహదారే నిలువెత్తు సాక్ష్యం. రోడ్డు కాదు, అది మృత్యు గుంతల మయం. అడుగడుగునా నోళ్లు తెరుచుకున్న భారీ గుంతలు, వర్షానికి నిలిచిన నీటితో కనిపించని ప్రమాదాలు... ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నా, ప్రభుత్వ యంత్రాంగంలో మాత్రం చలనం లేదు.ప్రభుత్వం మొద్దునిద్రకు నిరసనగా దుబ్బాకలో సీపీఎం సర్పంచులు వినూత్న నిరసనకు దిగారు. రోడ్డుపై నిలిచిన నీటి గుంతల్లోనే కూర్చుని, అధికారుల తీరును ఎండగట్టారు.సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ "ఇది రోడ్డు కాదు, ప్రమాదాలకు ఆహ్వానం. తాత్కాలికంగా పూడ్చడానికి కూడా తట్టెడు మట్టి తీసుకురాలేని దౌర్భాగ్య స్థితిలో ఆర్&బి శాఖ ఉంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆసుపత్రికి వెళ్లే గర్భిణీలు, రోగులు ఈ రోడ్డుపై నరకం చూస్తున్నారు. వాహనాలు రోజూ రిపేర్లకు నోచుకుంటున్నాయి. ప్రజల ప్రాణాలు పోయే వరకు అధికారులు వేచి చూస్తారా?" అని ధ్వజమెత్తారు.మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహా మాట్లాడుతూ "ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు మొహం చాటేశారు. ఇది నిర్లక్ష్యం కాదు, ప్రజల ప్రాణాలతో చెలగాటం" అని మండిపడ్డారు.మా డిమాండ్లు సూటిగా:వెంటనే యుద్ధప్రాతిపదికన గుంతలను పూడ్చి ప్రమాదాలను నివారించాలి.రామన్నపేట - పల్లెపహాడ్ రోడ్డుకు పూర్తిస్థాయి, నాణ్యమైన తారు రోడ్డును వెంటనే మంజూరు చేయాలి.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే, గ్రామాల ప్రజలను వేలాదిగా సమీకరించి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని, రహదారిపై రాస్తారోకో చేస్తామని సీపీఎం సర్పంచులు గట్టిగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కల్లూరి నగేష్, జంపాల అండాలు, తొలుపునూరి శ్రీనివాస్, మేడి గణేష్, పల్లివాడ ఉప సర్పంచ్ పావిరాల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లోని శ్రీ బాలాజీ టౌన్షిప్ లో ఘనంగా సంగీత కచేరి



**వినాయక మండపం వద్ద అలరించిన సంగీత స్వరాలు**

**శ్రీ స్వరరాగ సంగీత సుధా అకాడమీ విద్యార్థుల గానామృతం**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** షాద్‌నగర్ పట్టణంలోని వినాయక మండపం వద్ద శ్రీ సాయి బాలాజీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ స్వరరాగ సంగీత సుధా అకాడమీ విద్యార్థులచే సంగీత కచేరీని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆలపించిన శ్రావ్యమైన గీతాలు, రాగాలు సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కచేరీ ఆద్యంతం ప్రేక్షకులు ఆసక్తిగా వీక్షిస్తూ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా సంగీత గురువులు ప్రేమ్‌రాజ్, సురేందర్, తబలా గురువు నరసింహాచా రిని శ్రీ సాయి బాలాజీ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువులు విద్యార్థులకు అందిస్తున్న సంగీత శిక్షణను కమిటీ సభ్యులు అభినందించారు. చిన్నారులు తమ ప్రతిభను చాటుతూ అందించిన సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.సంగీత కచేరీతో వినాయక మండపం పరిసర ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. విద్యార్థుల గానంతో ఆ ప్రాంతమంతా సంగీత స్వరాలతో మార్మోగింది. కమిటీ సభ్యులు, సంగీత అకాడమీ నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, భక్తులు, స్థానికులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు. విద్యార్థులను నిర్వాహకులు అభినందించారు.

## నీర్నంలలో జాతి రత్నాలు యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం



**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 20:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో వినాయకుని పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జాతి రత్నాలు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ జాతి రత్నాలు యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాలతి పార్థివ దేహానికి నివాళు లర్పించిన విజయసారథి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 20:** మాలతి పార్థివ దేహానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ సారథి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని 30 వార్డు వాస్తవ్యుడు ప్రముఖ ఉపాధ్యాయుడు కందుల ప్రేమ్ కుమార్ సతీమణి ఉపాధ్యాయురాలు కందుల మాలతి మృతిచెందగా ఆదివారం వారి గృహానికి వెళ్లి మృతురాలు మాలతి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, 18 వ వార్డు కౌన్సిలర్ దేశపల్లి నవీన్ లింగాల విజయ్ వంకాయలపాటి చిరంజీవి, బోళ్ల భద్రయ్య కోన సత్యం మంద రవి గొల్ల గోపు కిషోర్ ఉన్నారు.

## వార్డు సభ్యుల ఫోరమ్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**షాద్‌నగర్ ఫోరమ్ అధ్యక్షుడిగా శ్రీకాంత్ యాదవ్**

**వార్డు సభ్యుల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** తెలంగాణ వార్డు సభ్యుల ఫోరమ్ షాద్‌నగర్ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఎన్నికైన మామిడిపల్లి శ్రీకాంత్ యాదవ్‌ను మాజీ రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకటరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వార్డు సభ్యుల సమస్యలను సమానంగా పరిష్కరించేందుకు ఫోరమ్ కృషి చేయాలని సూచించారు. వార్డు సభ్యుల హక్కులు, గౌరవం, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన ఫోరమ్ నాయకులు, వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని వార్డు సభ్యుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అంతిరెడ్డిగూడ 8వ వార్డు సభ్యురాలు శోభ ఆంజనేయులు, 7వ వార్డు సభ్యుడు జంగా శ్రీనివాసు, నందిగామ నెహ్రూ బాబు, అయిత నరేష్, వెంకట్రాంరెడ్డి, గుర్రంపల్లి యాదయ్య, పరమేష్, ధర్మేంద్ర, జంగ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపురం అంబేద్కర్ భవనం వద్ద ఘనంగా అన్నదానం

**● దాతల సహకారంతో విజయవంతం చేసిన అంబేద్కర్ యూత్**




**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 20:** రామన్నపేట మండలం లక్ష్మాపురం ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ భవనం (కమ్యూనిటీ హాల్) వద్ద అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యూత్ లక్ష్మాపురం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. గ్రామంలో ఐక్యతను, సేవా భావాన్ని చాటుతూ నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. అన్నదాన దాతలు: బత్తుల కృష్ణవేణి - కృష్ణయ్యఉంగాల లింగమ్మ - లింగయ్య కొమ్ము మల్లమ్మ - భీమయ్యవేముల లక్ష్మీదేవి - పాపయ్య కొమ్ము నర్సమ్మ - మారయ్యకొమ్ము మంగమ్మ - లక్ష్మయ్య మారగోని మాధవి - యాదగిరిఅన్నదానానికి సహకరించిన దాతలకు, పాల్గొన్న గ్రామ ప్రజలందరికీ అంబేద్కర్ యూత్ - లక్ష్మాపురం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## "హలో కళాకారుడా... చలో యాదగిరిగుట్ట"

**ఉద్యమకారులంతా తరలిరావాలి**

**ఈనెల 27న యాదగిరిగుట్టలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవం**


**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిట్యాల మండల అధ్యక్షులు జన్నె యుగేందర్**



**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో "హలో కళాకారుడా.. చలో యాదగిరిగుట్ట" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిట్యాల మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 27న యాదగిరిగుట్టలో 9వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల కోసం ఫోరం గత తొమ్మిదేళ్లుగా నిరంతరం పోరాడుతోందన్నారు. ఫోరం ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీను ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు యుగేందర్ తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరించి, ఎన్నికల మేనిఫెస్టోలో వాటిని పొందుపరిచేలా కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 27న యాదగిరిగుట్టలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్రంలోని ఉద్యమకారులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జన్నె యుగేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాట్రేవుల కుమార్, గౌరవ అధ్యక్షులు సాధ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కన్నబోయిన అశోక్, కోశాధికారి కంచర్ల కుమారస్వామి, ఉపాధ్యక్షులు సంఘ రాజేందర్, జాలిగపు కృష్ణయ్య, కార్యదర్శులు బయగాని గణపతి, వేముల శీను, గౌరవ సలహాదారులు చెక్క నర్సయ్య, ఉద్యమకారుల నాయకులు బొట్ల రవి, గొర్రె సతీష్, శ్రీరామ్ సదయ్య, భోగం నర్సయ్య, బానోతు రాజు నాయక్, రాయిని శ్రీకాంత్, దేవరకొండ సత్యనారాయణ, ధారావత్ రాజు నాయక్, ఉప్పుల కిరణ్, బండారి శ్రీను, పరమేశ్వర్, బండి శీను, తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఇ.ఎల్.వి. భాస్కర్

**- చిన్న కొండూరులో ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు**



**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 20:** చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఇ.ఎల్.వి. భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఇ.ఎల్.వి. భాస్కర్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పండుగలను నిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గత 27 ఏళ్లుగా ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ, వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న నిర్వాహకులను ఇ.ఎల్.వి. భాస్కర్ అభినందించారు. కార్యక్ర మంలో ఆజాద్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య సంఘం అన్న వితరణ కార్యక్రమం




**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 20:** రామన్నపేటలోని ఆర్యవైశ్య వినాయక మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొంపల్లి విజయనందం, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఈశ్వరయ్య, ఆర్యవైశ్య భవన్ అధ్యక్షులు కొంపల్లి సుదేష్, టౌన్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి సందీప్, ఉప్పు ప్రకాష్, మాజీ సర్పంచ్ లక్ష్మాపురం, డోగుపర్తి సుభాష్, రాయిని కృష్ణమూర్తి, రాయిని నవీన్, మధు, రాంబాబు, తడకమళ్ల వేణు, కాచం శ్రీను, కొంపల్లి నరసయ్య, షీలా నాగభూషణం, రంగా విట్టల్, శ్రీను, కొంపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కాలనీలో ఘనంగా అన్నప్రసాద వితరణ



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 20:** రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో పద్మశాలి కాలనీయందు నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కాలనీభక్తులు పూజలు ఘనంగా నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. కాలనీ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్, కైరంకొండ మోహన్, వనం సిద్దేశ్వర్, సంగిశెట్టి పాండు(ప్రజా పక్షం రిపోర్టర్)గడ్డం నరసింహ, గుర్రం శంకరయ్య గుర్రం సత్యనారాయణ, బడుగు శివ, రాపోలు అమర్, బడుగు నారాయణ, జెల్ల గోపాల్, కర్నాటి శ్రీరాములు, పొట్టబత్తిని శంకర్, పాపని కేశవులు, జెల్ల పద్మమ్మ, గంజి గణేష్, వనం నరసింహ, కందగట్ల నవీన్ కుమార్, కందగట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్‌ఎస్ ఎన్నారంలో నో బ్యాగ్ డే, హిందీ దివస్, తల్లిదండ్రుల సమావేశం




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 20:** జడ్పీహెచ్ఎస్ ఎన్నారం పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే, హిందీ దివస్ వేడుకలు, తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సృజనాత్మక కార్యక్రమాలు, ఆటలు, హిందీ వ్యాసరచన, కవితా పఠనం పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల ప్రగతి, హాజరు, క్రమశిక్షణపై తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులు చర్చించారు. చివరగా పాఠశాలలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

## పెద్దగోపతిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా**

**తొలి అక్షరం/కొణిజర్ల, సెప్టెంబర్ 20:** కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామపంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు ఆదివారం సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అందజేశారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పెద్దగోపతి గ్రామపంచాయతీ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన నెల్లూరు రామారావుకు సుమారు రూ.28 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును, పెద్దగోపతి గ్రామానికి చెందిన వంకాయల నరేష్‌కు రూ.12 వేల విలువైన చెక్కును ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయం కొంత మేర ఆర్థిక భరోసాను కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్, నున్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# స్నేహా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం






**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్నేహా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాగన్న దర్వాజా వద్ద మహా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మొదట గణపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కొలువుదీరిన వినాయకుడిని దర్శించుకుని,వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని,ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు.అలాగే పండుగను భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కాలనీ ప్రజలకు సూచించారు.వినాయక మండపం వద్ద నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు,భక్తి కార్యక్రమాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్కరూ భక్తితో పాటు సామాజిక బాధ్యతను కూడా పాటిస్తూ పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు విగ్రహ దాత చీకటి వీరస్వామి,మాజీ కార్పొరేటర్ తోట వెంకన్న,చీకటి ఆనంద్,పుప్పాల ప్రభాకర్,కానుగంటి శేఖర్,మాజీ కౌన్సిలర్ గోపు సారయ్య,చీకటి కిషోర్,చీకటి నవీన్,చీకటి సాంబయ్య,చీకటి క్రాంతి,చీకటి కిరణ్,చీకటి కీర్తి తదితరులు పాల్గొన్నారు

# జెట్ట మహేందర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

- మహేందర్‌ను శాలువాతో సన్మానించి ఎమ్మెల్యే శంకర్ జన్మదిన శుభాకాంక్షలు
- మోత్కులగూడ ముద్దుబిడ్డ మహేందర్‌కు అభినందనల వెల్లువ



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** నందిగామ మండలంలోని మోత్కులగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్ట మహేందర్ జన్మదినం సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహేందర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే శంకర్ మహేందర్‌ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రాజకీయ రంగంలో మరింతగా రాణిస్తూ ప్రజల ఆదరణ పొందాలని, అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు.మోత్కులగూడ గ్రామానికి చెందిన మహేందర్ యువతలో చురుకైన వ్యక్తిగా గుర్తింపు పొందారని పలువురు పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ యువతను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. మహేందర్‌కు భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# మోత్కులగూడలో సోమవారం అన్నదానం

**గణేష్ ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం**

**మోత్కూల గూడా గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్**

**అన్నదానానికి హాజరుకానున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన శివాజీ యూత్ గణేష్ మండపం వద్ద సాయంత్రం 7:30 గంటలకు అన్నదానం ప్రారంభం కానుంది. గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు, ప్రస్తుత, మాజీ వార్డు సభ్యులు, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# సహజ ఆహారమే ఆరోగ్యానికి ఆధారం

- జూలూరుపాడు ఆరోగ్య జీవన యాత్ర బృందం భాగస్వామ్యం
- యోగా ట్రైనర్ వేల్పుల బోస్‌కు ఘన సన్మానం



**తొలి అక్షరం/ఏన్కూరు, సెప్టెంబర్ 20:** ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకొని ముందుకు సాగుతున్న జూలూరుపాడు ఆరోగ్య జీవన యాత్ర బృందం ఆదివారం ఏన్కూరు మండల కేంద్రంలోని కమ్మవారి సత్రంలో నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో పాల్గొంది.ఏన్కూరు యోగా బృందం ఆహ్వానం మేరకు యోగా ట్రైనర్ వేల్పుల బోస్ ఆధ్వర్యంలో జూలూరుపాడు ఆరోగ్య జీవన యాత్ర బృందం సభ్యులు కార్యక్రమానికి హాజరై ఏన్కూరు యోగా సాధకులతో కలిసి సూక్ష్మ వ్యాయామాలు, సూర్య నమస్కారాలు, వివిధ యోగాసనాలు, శ్వాసాభ్యాసాలు, ధ్యానం నిర్వహించారు.ఈ సందర్భంగా వేల్పుల బోస్ మాట్లాడుతూ.. ఆరోగ్యం అనేది కేవలం అనారోగ్యం లేకపోవడం మాత్రమే కాదని, మన ఆహారం, శారీరక శ్రమ, ఆలోచనలు, ప్రకృతితో మనకున్న అనుబంధం కూడా ఆరోగ్యకరమైన జీవనంలో భాగమని అన్నారు. జూలూరుపాడు ఆరోగ్య జీవన యాత్రలో యోగా, వాకింగ్, ధ్యానంతో పాటు సహజ ఆహారం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

**పుట్టినరోజు.. ఒక మొక్కకు పుట్టినరోజు**

పుట్టినరోజు వేడుకలకు ఆరోగ్యకరమైన, పర్యావరణహితమైన రూపాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో తమ బృందం కొన్ని ఆచరణలను కొనసాగిస్తోందని బోస్ తెలిపారు. "పుట్టినరోజున ఒక మొక్క నాటాలి.. ఆ మొక్కతో పాటు మన జ్ఞాపకం కూడా పెరగాలి" అనే ఆలోచనతో పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటి, దాని సంరక్షణ బాధ్యత తీసుకుంటున్నామని చెప్పారు.అలాగే మైదాతో తయారు చేసిన కేకులకు బదులుగా సహజమైన పండ్లతో ఫ్రూట్ కేక్ తయారు చేసి వేడుకలు నిర్వహించే విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వేడుకలో ఆనందంతో పాటు ఆరోగ్యం, ప్రకృతి పట్ల బాధ్యత కూడా ఉండాలన్నదే తమ ఉద్దేశమన్నారు.

**సహజ ఆహారమే ఆరోగ్యానికి ఆధారం**

జంక్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, మొలకలు, పప్పులు, గింజలు వంటి సహజ ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిత్య జీవితంలో యోగా, నడక, ధ్యానాన్ని భాగం చేసుకోవాలని కోరారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత**

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు శుభకార్యాలు, విందులకు వెళ్లేటప్పుడు స్టీల్ ప్లేట్, స్టీల్ వాటర్ బాటిల్‌ను వెంట తీసుకెళ్లి వినియోగించడం ద్వారా తమ వంతు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఒక్కసారి ఉపయోగించి పడేసే వస్తువులకు బదులుగా పునర్వినియోగించగల వస్తువులను ఉపయోగించాలని కోరారు.

**సాత్విక అల్పాహారం**

జూలూరుపాడు నుంచి వచ్చిన ఆరోగ్య జీవన యాత్ర బృందానికి ఏన్కూరు యోగా సభ్యులు నానబెట్టిన పల్లీలు, పెసలు, ఖర్జూరం, కీరదోస, బీట్‌రూట్, క్యారెట్, కాకరకాయ, జీడిపప్పు, బాదం తదితరాలతో సాత్విక అల్పాహారం అందించారు.

**వేల్పుల బోస్‌కు ఘన సన్మానం**

ఈ సందర్భంగా యోగా ట్రైనర్ వేల్పుల బోస్‌ను ఏన్కూరు యోగా బృందం ఘనంగా సన్మానించింది. ఆరోగ్యం, సహజ ఆహారం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య జీవన యాత్ర బృందం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఏన్కూరు యోగా సభ్యులు అభినందించారు."ఒక్కరి ఆరోగ్యం నుంచి కుటుంబ ఆరోగ్యం.. కుటుంబ ఆరోగ్యం నుంచి సమాజ ఆరోగ్యం.. సమాజ ఆరోగ్యం నుంచి ప్రకృతి పరిరక్షణ" అనే భావనతో రెండు ప్రాంతాల యోగా బృందాలు కలిసి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏన్కూరు యోగా బృందం సభ్యులు మేడా ధర్మారావు, దేవిశెట్టి చిట్టిబాబు, వందనపు ముత్యం, చిత్తరి బాబురావు, వడ్డెం రామారావు, పిన్ని వెంకటనరసయ్య, బానోత్ నరసింహారావు, పొన్నం హరికృష్ణ, దొరబాబు, జలసాని శ్రీనివాస్ రావు. నవీన్ వెంకట్ నరేష్ మురళి నాగేశ్వరరావు లు పాల్గొన్నారు..

# రైజింగ్ డే సందర్భంగా ఆర్‌పీఎఫ్ సేవా కార్యక్రమాలు

**ప్రయాణికుల భద్రతపై ఆర్‌పీఎఫ్ అవగాహన**

**షాద్‌నగర్‌లో ఘనంగా ఆర్‌పీఎఫ్ రైజింగ్ డే**






**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** అఖిల భారత ఆర్‌పీఎఫ్ రైజింగ్ డే సందర్భంగా షాద్‌నగర్‌లో ఆర్‌పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో పలు సామాజిక, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ ఐ / ఆర్‌పీఎఫ్ కే . శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఐ /ఆర్‌పీఎఫ్ అబ్దుల్ ఖమర్‌తో పాటు కానిస్టేబుళ్లు జయవీర్, రాంపూజన్ సింగ్, ఔ/కానిస్టేబుల్ సునీత కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్‌పీఎఫ్ కార్యాలయం, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం యోగా కార్యక్రమం నిర్వహించి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. రైల్వే ప్రయాణికులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రయాణ సమయంలో తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. దొంగతనాలను నివారించేందుకు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు కనిపిస్తే వెంటనే ఆర్‌పీఎఫ్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.ప్రయాణ సమయంలో ఏదైనా సహాయం అవసరమైనా, అత్యవసర పరిస్థితి ఎదురైనా రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ 139కు సంప్రదించాలని ప్రయాణికులకు వివరించారు. అనంతరం షాద్‌నగర్‌లోని షెల్టర్ఫ ర్అ ర్బన్హో మిలీస్ను ఆర్‌పీఎఫ్ సిబ్బంది సందర్శించారు. అక్కడి నివాసులతో ఆత్మీయంగా మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు.ఆర్‌పీఎఫ్ రైజింగ్ డే వేడుకల్లో భాగంగా వారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవాభావం, భద్రత, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయి.

# మరణానంతరం కూడా సేవ చేయవచ్చు... దర్శనం కుటుంబం చూపించిన మానవతా మార్గం

**- మెడికల్ కాలేజీకి దర్శనం వెంకటమ్మ పార్థివ దేహం**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 20:** మరణా అనంతరం కూడా సేవ చేయొచ్చని దర్శనం కుటుంబం మార్గం చూపించారు. "మన జీవితం మన కోసం మాత్రమే కాదుడ మన తర్వాతి తరాలకు కూడా ఉపయోగపడాలి" అనే గొప్ప సందేశాన్ని దర్శనం కుటుంబం ఆచరణలో చూపించింది.మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన దర్శనం వెంకటమ్మ (76) శనివారం హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో మృతి చెందారు. ఆమె కుమారుడు న్యాయవాది దర్శనం రామకృష్ణ, తమ్ముడు ఏఆర్ కానిస్టేబుల్ నాగార్జున, ఐదుగురు అక్కాచెల్లెళ్లతో కలిసి, లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ప్రోత్సాహంతో తమ తల్లి పార్థివ దేహాన్ని భావి వైద్య విద్యార్థుల అధ్యయనం, పరీక్షలు, వైద్య పరిశోధనలకు ఉపయోగపడేలా మానుకోట మెడికల్ కాలేజీకి దానం చేయాలని నిర్ణయించారు.హైదరాబాద్ ఆసుపత్రి నుంచి వెంకటమ్మ పార్థివ దేహాన్ని మహబూబాబాద్‌లోని వారి నివాసానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాలోతు కవిత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు, న్యాయవాదులు, ప్రజా మరియు కుల సంఘాల నాయకులు, జర్నలిస్టులు, బంధుమిత్రులు తరలివచ్చి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం వెంకటమ్మ పార్థివ దేహాన్ని గౌరవప్రదంగా ఊరేగింపుగా మానుకోట మెడికల్ కాలేజీకి తీసుకెళ్లి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ రెడ్డి, అనాటమీ హెచ్‌ఓడీ డాక్టర్ భరత్ కుమార్లకు అప్పగించారు.

**ఒక తల్లి సేవ... వందలాది మంది వైద్య విద్యార్థులకు పాఠం**

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, భర్తను కోల్పోయిన అనంతరం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ వెంకటమ్మ తన ఏడుగురు సంతానాన్ని పెంచి పోషించి ప్రయోజకులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.జీవితాంతం కుటుంబాన్ని నిలబెట్టిన ఆమె, మరణానంతరం కూడా తన పార్థివ దేహం ద్వారా భావి వైద్యులకు ఉపయోగపడేలా సేవ చేయడం గొప్ప ఆదర్శమని అన్నారు.వైద్య విద్యార్థులు మానవ శరీర నిర్మాణాన్ని అధ్యయనం చేసి, భవిష్యత్తులో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ దానం ఉపయోగపడుతుందని తెలిపారు.శరీరదానం, అవయవదానం వంటి విషయాలపై సమాజంలో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు.మన జీవితం ముగిసిన తర్వాత కూడా మన శరీరం వైద్య విద్యకు ఉపయోగపడితే, అది మనిషిగా సమాజానికి అందించే చివరి సేవగా నిలుస్తుంది.అందుకే శరీరదానం గురించి ప్రతి కుటుంబం అవగాహన కలిగి ఉండాలని, కుటుంబ సభ్యుల సమ్మతితో ఇటువంటి మానవతా నిర్ణయాలపై ఆలోచించాలని పిలుపునిచ్చారు.

**వెంకటమ్మకి ఘన నివాళి**


ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ కార్యదర్శి పరాకాల రవీందర్ రెడ్డి, సెక్రటరీ పరుపల్లి రమేష్ బాబు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి టపేట్ల స్కైలాబ్ బాబు, హీూూ అధ్యక్షుడు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడాల సత్యనారాయణ, కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మిగౌడ్, రోటరీ క్లబ్ సెక్రటరీ శంతన్ రామరాజు, బోడ లక్ష్మణ్, యాళ్ల మురళీధర్ రెడ్డి, దుద్దెల రామమూర్తి, ఇనుగుర్తి సుధాకర్, మంగళంపల్లి రాజ్ కుమార్, బానోత్ భీమ్లా నాయక్, మందుల రఘు, వడ్లకొండ సుభాష్, మహ్మద్ సుభానీ, సలీమా, ఆరిపాక రాజేష్ దంపతులు తదితరులు నివాళులు అర్పించారు.

# వర్షాలు సకాలంలో కురవాలి

**పాడిపంటలు సమృద్ధిగా పండాలి**

**ప్రజలు రైతులు సుఖసంతోషాలతో జీవించాలి**

**జంగోనిగూడ పృథ్వి కాలనీలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**






తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20: వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. నందిగామ మండలం అంతిరెడ్డి గూడ గ్రామపంచాయతీ జంగోనిగూడ పృద్వి కాలనీలో వినాయక మండపం వద్ద షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. వర్షాలు పడక రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భగవంతుని ఆశీస్సులతో వర్షాలు కురిసి పంటలు పండి రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో జీవించే విధంగా భగవంతుడు ఆశీస్సులు ఇవ్వాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు జిల్లెల వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, అంతిరెడ్డిగూడ సర్పంచ్ గడ్డల మంజుల యాదగిరి, మాజీ సర్పంచ్ గోవింద్ అశోక్, ఉపసర్పంచ్ జంగ మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు బిజుర్ల శోభా ఆంజనేయులు, జంగ శ్రీనివాస్, నాయకులు తుమ్మల జగన్, పృథ్వి కాలనీవాసులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్న పాదయాత్రలో సంఘీభావం తెలిపిన జాతీయ బీసీ సేన



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20: బీసీల హక్కుల కోసం బీసీల రాజ్యం అధికారం కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పాదయాత్రలో భాగంగా ఈరోజు షాద్నగర్ టౌన్ లో ఆగమనం కాదా జాతీయ బీసీ సేన తరపున మల్లన్నకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా ఆహ్వానం పలకడం జరిగింది తదుపరి ఉద్యమకారుల విగ్రహాలకు పూలమాలను వేసి తన పాదయాత్రలో తమవంతుగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ షాద్నగర్ నియోజకవర్గం ఇన్చార్జి ప్యాట జయ శ్రీకాంత్, చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్, షాద్నగర్ టౌన్ అధ్యక్షురాలు కే సరస్వతి టౌన్ ఉపాధ్యక్షురాలు పద్మ బీసీ నాయకులు రవికుమార్ గౌడ్ నక్క మల్లేష్ మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**- కొత్తూరు,వీర్లపల్లిలో వినాయక సందర్శించి పలు అన్నదాన కార్యక్రమాలకు ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలో కొత్తూరు, వీర్లపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన గణనాధుల మండపాలను ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాలు భక్తిభావంతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మాజీ కౌన్సిలర్లు మాదారం నరసింహులు గౌడ్,జె శ్రీనివాస్ గౌడ్, సోమ్లా నాయక్,మాజీ ఎంపిటిసి మాదారం కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,వీర్లపల్లి ఉపసర్పంచ్ నాగయ్య, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్,శివచారి,విష్ణు మూర్తి, శ్రీను,అనిల్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికారమే లక్ష్యం: తీన్మార్ మల్లన్న

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి: మల్లన్న**

**14,500 కి.మీ. మహా పాదయాత్రకు శ్రీకారం**






తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20: బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా తెలంగాణవ్యాప్తంగా 14,500 కిలోమీటర్ల మేర మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలంగాణ రాజ్య అధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న తెలిపారు. గోల్కొండ కోట నుంచి ప్రారంభమైన పాదయాత్ర షాద్‌నగర్‌కు చేరుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో అనేకం ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. జనాభాలో బీసీలు అధికంగా ఉన్నప్పటికీ రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని ప్రశ్నించారు. షాద్‌నగర్‌లోని ఎస్టీ హాస్టల్‌ను మల్లన్న సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతులను పరిశీలించారు. హాస్టల్‌లో బాత్రూమ్‌లు, ఇతర మౌలిక సదుపాయాలు సరిగా లేవని ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న అప్పులు, బీసీల కోసం కేటాయిస్తున్న నిధుల వినియోగంపైనా ప్రశ్నలు లేవనెత్తారు. పేదల భూముల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే పాదయాత్ర ఉద్దేశమని మల్లన్న తెలిపారు.

# నకిరేకల్‌లో శివాజీ నగర్ రైజింగ్ యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయక పూజలు

**- చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలకు మెమెంటోల ప్రధానం - దైద రవీందర్**





తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 20: నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని శివాజీ నగర్ లో రైజింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై వినాయకుని దర్శించుకున్నారు. అనంతరం యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులను ఘనంగా సన్మానించారు. చిన్నారులకు, వారి కుటుంబ సభ్యులకు మెమెంటోలు అందజేసి అభినందించారు. భక్తి శ్రద్ధలతో, పర్యావరణాన్ని కాపాడే విధంగా మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా దైద రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ఆకుల నాగయ్య, ప్రశాంత్, హేమంత్, యశ్వంత్, రైజింగ్ యూత్ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శోభనాద్రిపురం పాఠశాలలో వినూత్నంగా పేరెంట్-టీచర్ మీటింగ్

**- చదవడం, డిక్టేషన్ పై ప్రత్యేక దృష్టి - విద్యార్థుల ప్రగతికి ప్రణాళిక**



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 20: ఎంపీ యుపిఎస్ శోభనాద్రిపురం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్-టీచర్స్ మీటింగ్ ఆదర్శంగా నిలిచింది. కేవలం మార్కులు చెప్పడం కాకుండా, ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని తల్లిదండ్రుల ముందు ప్రత్యక్షంగా ప్రదర్శించడం ఈ సమావేశం ప్రత్యేకత. విద్యార్థుల్లో ఎక్కడ గ్యాప్స్ ఉన్నాయో అక్కడికక్కడే గుర్తించి, వాటిని సరిదిద్దేందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో చర్చించారు. గడిచిన మూడు నెలల్లో జరిగిన విద్యా కార్యక్రమాలను వివరించడంతో పాటు, వచ్చే నెలలో చేపట్టబోయే ప్రణాళికలను తల్లిదండ్రులకు వివరించారు. స్మార్ట్ ఫోన్ టైమర్ తో రీడింగ్ టెస్ట్: ఈ సమావేశంలో అత్యంత ఆసక్తికర అంశం – విద్యార్థులు నిమిషానికి ఎన్ని పదాలు చదవాలి, ప్రస్తుతం ఎన్ని చదువుతున్నారో స్మార్ట్ ఫోన్ లో టైమర్ పెట్టి లైవ్ లో పరీక్షించడం. చదవడంలో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. విద్యార్థులు రాతలో ముందున్నా, చదవడం మరియు చూడకుండా రాయడం (డిక్టేషన్) లో వెనుకబడి ఉన్నారని గుర్తించారు. అందుకే వచ్చే నెల మొత్తం రీడింగ్ మరియు డిక్టేషన్ పై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తీర్మానించారు. వచ్చే పేరెంట్స్ మీటింగ్ లో విద్యార్థుల డిక్టేషన్ నైపుణ్యాలను ప్రదర్శిస్తామని, అందుకు తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, సీనియర్ ఉపాధ్యాయురాలు కళావతి, ఉపాధ్యాయురాలు శర్వాణి, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్‌లో మెరిసిన షాద్నగర్ విద్యార్థులు

**మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పతకాలతో సత్తా చాటిన విద్యార్థులు**

**కాటేదాన్ ఛాంపియన్‌షిప్‌లో YBKCI విద్యార్థుల ప్రతిభ**

**స్వర్ణ, రజత, కాంస్య పతకాలతో షాద్నగర్ విద్యార్థుల విజయకేతనం**




తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20: మార్షల్ ఆర్ట్స్‌లో షాద్ నగర్ పట్టణానికి చెందిన యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు సత్తా చాటారు. కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్2026లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. కటా విభాగంలో 17 మంది, కుమిటే విభాగంలో 8 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులు స్వర్ణ, రజత, కాంస్య పతకాలను సాధించారు. పోటీల్లో విజయాలు సాధించిన విద్యార్థులను నిర్వాహకులు సాయినాథ్ అభినందించారు. క్రీడల్లో ప్రతిభను పెంపొందించుకోవడానికి నిరంతర సాధన, క్రమశిక్షణ ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాల పట్ల తల్లిదండ్రులు,యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ సాయినాథ్ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

# వరుసగా వెయ్యి కోట్ల కలెక్షన్స్..

సాధారణంగా భారీ బడ్జెట్‌లతో తీసిన సినిమాలు తరచుగా బాక్సాఫీస్ వద్ద విఫలమవుతాయి. దీనికి ఉదాహరణ ఇటీవల విడుదలైన 'టాక్సిక్' సినిమా తీవ్ర నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. సుమారు రూ. 500 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమైంది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటించిన ఈ మూవీ నిరాశపరిచింది. ఆకట్టుకునే కథాంశాలున్న తక్కువ బడ్జెట్ చిత్రాలు ప్రజాదరణ పొందుతున్నాయి. అయితే ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ సౌత్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తుంది. 5 చిత్రాలలో నటించి, రూ. 1000 కోట్లు వసూలు చేసిన నటి గురించి మీకు తెలుసా? ఆమె మరెవరో కాదు మమితా బైజు. ఆమె ప్రస్తుతం వరుస అవకాశాలు అందుకుంటున్నాయి. ఆమె నటించిన విడుదలైన చిత్రాలు అభిమానుల నుండి మంచి స్పందనను అందుకుంటున్నాయిమమితా బైజు 2017లో విడుదలైన 'సర్వోపరి బాలక్కరన్' చిత్రంతో సినీ పరిశ్రమలో నటిగా అరంగేట్రం చేశారు. ఆమె మలయాళంలో అనేక చిత్రాలలో నటించినప్పటికీ, 'ప్రేమలు' చిత్రమే ఆమెకు మలయాళం దాటి ఇతర భాషలలోనూ మంచి పేరు తెచ్చిపెట్టింది. 'రెబెల్' సినిమా మమితకు తమిళ చిత్రసీమలో ప్రవేశం కల్పించినప్పటికీ, 'డ్యూడ్' ఆమెకు అద్భుతమైన అరంగేట్రాన్ని అందించింది. ధనుష్ నటించిన 'కర' చిత్రంలో ఆమె అద్భుతంగా నటించింది. ఆ సినిమా తర్వాత, ఆమె విజయ్ నటించిన 'జననాయకన్' చిత్రంలో నటించింది. ఆ తర్వాత, మమిత బైజు 'విశ్వనాథ్ అండ్ సన్స్' , 'బెత్లెహెం కుటుంబ యూనిట్' చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలను అందుకుంది. బాక్సాఫీస్ వసూళ్ల పరంగా, మమిత నటించిన 'ప్రేమలు' రూ. 130 కోట్లు సంపాదించింది. 'డ్యూడ్' రూ. 100 కోట్లకు పైగా వసూలు చేసింది. విజయ్ నటించిన 'జననాయకన్' రూ. 300 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం. సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ. 260 కోట్లు వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. నివిన్ పౌలీ నటించిన 'బెత్లెహెం కుటుంబ యూనిట్' రూ. 300 కోట్లు వసూలు చేసి మలయాళంలో రికార్డు సృష్టించింది.దీంతో మమితా బైజు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా సంపాదించిన నటిగా గుర్తింపు పొందారు. ఆమె నటించిన చిత్రాలను అభిమానులు కనీస గ్యారెంటీగా ఆదరించారు. ఒక యువ నటిగా మమితా కేవలం మలయాళంలోనే కాకుండా తమిళంలో కూడా బిజీగా ఉండటం గమనార్హం.



# ఇంగ్లీష్ "రామాయణం"లో కీలక మార్పులు




భారతీయ సినీ చరిత్రలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న అద్భుత దృశ్యకావ్యం 'రామాయణం' నుంచి తాజా అప్ డేట్ వచ్చేసింది. ఈ ఎపిక్ మూవీకి సంబంధించిన ప్రమోషన్స్ ఇప్పటికే సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో ఏకంగా 100 కోట్ల డిజిటల్ వ్యూస్ సాధించి ఆల్‌టైమ్ రికార్డులను బ్రేక్ చేసింది.అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'రామాయణం' సినిమాను భారతీయ ఇంకా అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం ఒక భారీ దృశ్యకావ్యంగా తెరకెక్కిస్తున్నారు. అయితే, అన్ని మార్కెట్లలోనూ ఈ చిత్రం ఒకేలా ఉండదని తెలుస్తోంది. 'రామాయణం' ఇంగ్లీష్ వెర్షన్ నిడివి, హిందీ వెర్షన్‌తో పోలిస్తే దాదాపు 30 నిమిషాలు తక్కువగా ఉంటుంది. హిందీ వెర్షన్‌తో పోలిస్తే అంతర్జాతీయ వెర్షన్ నిడివి 30 నిమిషాలు తక్కువగా ఉండనుంది. అలాగే, గ్లోబల్ ఆడియెన్స్ కోసం 'రామాయణం'లో కీలక మార్పులు చేస్తున్నారు! గ్లోబల్ ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని పాటలను పూర్తిగా తొలగించారు.అంతర్జాతీయ వెర్షన్ నిడివిని మరింత కుదించి, విదేశీ థియేటర్ ప్రేక్షకులకు తగినట్లుగా సినిమాలోని కొన్ని భాగాలను ట్రిమ్ చేయనున్నారు. దాంతో భారతీయ భాషల వెర్షన్ల కంటే పూర్తిగా భిన్నంగా ఉండనుంది. ప్రపంచ థియేటర్ ప్రేక్షకులకు మరింత దగ్గరైన ఫార్మాట్‌లో సినిమాను వారి ముందుకు తీసుకెళ్లాలని మేకర్స్ భావిస్తున్నారు. సినిమాను అంతర్జాతీయ మార్కెట్ల కోసం ప్రత్యేకంగా లోకలైజ్ చేస్తున్నారు. కేవలం సాధారణ డబ్బింగ్‌పై ఆధారపడకుండా, నటీనటుల హావభావాలు చెక్కుచెదరకుండా టెక్నాలజీని ఉపయోగించి ఇంగ్లీష్, స్పానిష్, జపనీస్ భాషల్లోకి అనువదిస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు. హిందీ సినిమాను కేవలం ఇంగ్లీషులోకి డబ్బింగ్ చేసి వదలకుండా, ప్రపంచ ఆడియెన్స్ కు తగినట్లుగా గ్లోబల్ వెర్షన్‌ను తీర్చిదిద్దుతున్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేస్తున్నారు. మొదటి భాగం 2026 నవంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.



# వరంగల్ ఎయిర్ పోర్టుకు పేర్లు చెప్పిన సందీప్ రెడ్డి వంగా..

వరంగల్ లో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయడం అనేది ఆ ప్రాంత వాసుల దశాబ్దాల కల. అయితే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసే ఎయిర్ పోర్టుకు ఏ పేరు పెట్టాలనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల నుంచి సోషల్ మీడియా వేదికగా పలు సూచనలు కోరారు. ఈ క్రమంలోనే తాజాగా తమ దశాబ్దల కల నెరవేరిన సందర్భంగా వరంగల్ ప్రాంతానికి చెందిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సొంత పట్టణానికి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు సందీప్ రెడ్డి రెండు పేర్లను సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ కు రుద్రమ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ (=×రూ), కాకతీయ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ (ఖ×రూ) వంటి చారిత్రక పేర్లను సూచిస్తూ సందీప్ రెడ్డి వంగా వరుస ట్వీట్స్ చేశారు.ఆయన సూచనకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి 'దట్స్ ది స్పిరిట్..' అంటూ ఎక్స్(ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. సీఎం స్పందన పట్ల సంతోషాన్ని తెలియజేస్తూ తను ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్ హీరోగా రూపొందిస్తున్న "స్పిరిట్" సినిమాలో దట్స్ ది స్పిరిట్ అనే డైలాగ్ ను రాశానని, అదే మాట సీఎం రేవంత్ రెడ్డి గారి దగ్గర నుంచి రావడం ఆనందంగా ఉందని సందీప్ రెడ్డి వంగా పేర్కొన్నారు. సందీప్ రెడ్డి వంగా, సీఎం రేవంత్ రెడ్డి మధ్య సోషల్ మీడియా ద్వారా జరిగిన ఈ సంభాషణ నెటిజన్స్ దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. దీప్ రెడ్డి సినిమాల విషయానికి వస్తే.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూపొందిస్తున్న లేటెస్ట్ మూవీ స్పిరిట్. భారీ అంచనాల మధ్య తెరకెక్కిస్తున్న ఈ మూవీలో త్రిప్తి డిమ్రీ కథానాయికగా నటిస్తుంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది.

# నాని పాత్రకు జడలు పెట్టడానికి కారణం అదే



న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.శ్రీకాంత్ గారు.. ఈ కథకు స్ఫూర్తి ఏమిటి?–ఈ కథకు నిజ జీవిత సంఘటన, కొన్ని పాత్రలు, అలాగే ఫిక్షన్.. ఈ మూడు ఉన్నాయి.–మా అమ్మగారు ఆడపిల్ల పుడితే బాగుంటుందని భావించారు. కానీ పుట్టలేదు. నాకే జడలు వేసి, గౌన్ వేసి పెంచారు. నా రెండో క్లాస్ వరకు నాకు జడలు ఉండేవి. జడలు అక్కడి నుంచి తీసుకున్నాను. దీని వెనుక కూడా చాలా ఎమోషన్ ఉంటుంది.–– ఇందులో ఉండే రెవల్యూషన్, ఆ పాత్రలను నేను పుట్టి పెరిగిన గోదావరిఖని ప్రాంతం నుంచి స్ఫూర్తి పొందినవి. ఆదిలాబాద్, గోదావరిఖని ప్రాంతాల మధ్యలో జరిగిన సంఘటనలు తీసుకున్నాను. నేను సికింద్రాబాద్ రైల్వే క్వార్టర్స్‌లో ఉన్నాను. ఆ పక్కన ఉండే బస్తీలో జరిగే కథలాగా డిజైన్ చేశాను. మా ఊర్లో నేను చూసిన సంఘటనలన్నీ మళ్లీ ఇక్కడ నాకు కనెక్ట్ అయ్యాయి.–'దసరా'ని ఒక మంచి డ్రామాగా చేయాలనేది నా ఉద్దేశం. కాకపోతే ప్రమోషనల్ కంటెంట్ చూసి అదొక 'కేజీఎఫ్'లా చాలా మాస్‌గా ఉంటుందని అనుకున్నారు. థియేటర్‌లోకి వెళ్లి చూసిన తర్వాత ప్యూర్ డ్రామా ఉంది. ఆ విషయంలో కొంచెం డిసప్పాయింట్ అయ్యారని నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. కాకపోతే రెండు రోజుల తర్వాత దానికి ట్యూన్ అయిపోయారు. సినిమా బ్లాక్‌బస్టర్ అయ్యింది. రికార్డ్స్ వచ్చాయి.–కాకపోతే అప్పుడు ఆడియన్స్ కోరుకునేది తీస్తే అది కమర్షియల్‌గా హై ఫీల్ అవుతారు కదా అని అనిపించి, అలా నాని గారి దగ్గరికి వెళ్లి ఈ ఆలోచన చెప్పాను. ఆడియన్స్ కోరుకునేది ఇవ్వాలని ఉద్దేశంతో ఇప్పుడు 'ప్యారడైజ్' తీసుకొస్తున్నాం.

# నేను ఓ ప్రేమ జంటకు దగ్గరుండి పెళ్లి చేశా



టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ రీఎంట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ మెప్పిస్తున్నాడు. ఇప్పటికే మనోజ్ విలన్ గా చేసిన మిరాయ్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న దాదాలోనూ మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న ఈ స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది .ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా దాదా సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా తాజాగా యాంకర్ గానూ అవతారమెత్తాడు మనోజ్. కార్తీ హీరోగా నటించిన 'సర్దార్ 2' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగు ప్రమోషన్స్ లో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ కూడా భాగమయ్యారు. ఇందులో భాగంగానే ఇటీవల కార్తీ, ఎస్.జె సూర్యలతో స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా విషయాలతో పాటు తన పర్సనల్ లైఫ్ కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు మనోజ్ . ఇదేక్రమంలో కార్తీ సోదరుడు సూర్యతో తనకున్న అనుబంధాన్ని మంచు మనోజ్ షేర్ చేసుకున్నారు."నేను సూర్య అన్నని చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. నేను 9వ తరగతి వరకూ చెన్నైలో చదువుకున్నా. పదో తరగతి నుంచి తిరుపతిలో చదివా. కాలేజ్ చదువులు పూర్తి చేసుకొని మళ్లీ చెన్నై వెళ్లాను. అప్పుడు చెన్నైలో నాకు తెలిసిన ఓ ప్రేమ జంటకు దగ్గరుండి పెళ్లి చేశాను. వాళ్లింట్లో పెద్దలు ఒప్పుకోకపోవడంతో నేనే పెళ్లి పెద్దగా మారి వారిద్దరినీ ఒకటి చేశాను

# ఆ హీరోయిన్ నాకు నటనలో పోటీగా ఉండేది.. ఆమెలో ఫైర్ ఉంటుంది.. హీరో శ్రీకాంత్



టాలీవుడ్ హీరో శ్రీకాంత్ మేక తన కెరీర్, వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రేమకు నిర్వచనం అడిగినప్పుడు, ఆయన ఒకరికొకరు అండర్‌స్టాండింగ్, నమ్మకమే ముఖ్యమని చెప్పారు. తన భార్య ఊహతో ప్రేమ వివాహం గురించి మాట్లాడుతూ, ఆమె అందం, హీరోయిన్ హోదా, సంపద వంటి వాటికి ఆకర్షితుడిని కాలేదని స్పష్టం చేశారు. కట్నం లేదా ఆస్తుల గురించి తాను ఆలోచించలేదని, తన భార్య మెంటాలిటీ, సాఫ్ట్ నేచర్ నచ్చే తాను ఆమెను ప్రేమించానని అన్నారు. ఊహతో కలిసి నాలుగు సినిమాల్లో నటించడం వల్ల ఆమెను మరింత దగ్గరగా అర్థం చేసుకోగలిగానని తెలిపారు. శ్రీకాంత్ తన వంటల సరదాల గురించి కూడా ముచ్చటించారు. ఇంట్లో వంటగదిలోకి వెళ్లడం అరుదుగా ఉన్నప్పటికీ, స్నేహితులతో కలిసి కర్ణాటకలోని తన స్వస్థలం గంగావతిలో ఉన్న ఇంట్లో వంట కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పారు. అప్పుడప్పుడు తన భార్య ఊహకు ఫోన్ చేసి పప్పుచారు, చికెన్ వంటి వంటకాల రెసిపీలు అడిగి చేసుకుంటానని వెల్లడించారు. వంటలో చేసిన ఒక విఫల ప్రయోగాన్ని గుర్తు చేసుకుంటూ, చికెన్‌లో వైన్ బదులు బకార్డీ రమ్ వేయడం వల్ల వంట పాడుచేసుకున్నానని నవ్వుతూ చెప్పారు. ఆ వంట కంపు కంపుగా మారి, ఇంటి నిండా ఆ వాసన వచ్చేసిందని, అదొక చేదు అనుభవమని పేర్కొన్నారు.తనకు ఇష్టమైన దర్శకుల గురించి మాట్లాడుతూ, కె. రాఘవేంద్ర రావు, ఈ.వి.వి., ఎస్.వి. కృష్ణారెడ్డి, కృష్ణవంశీ, విశ్వనాథ్ వంటి దిగ్గజ దర్శకుల పేర్లను ప్రస్తావించారు. వీరందరూ ఇష్టమే అయినా, కృష్ణవంశీతో తనకు "ఒరేయ్ ఒరేయ్" అని పిలుచుకునేంత స్నేహబంధం ఉందని వివరించారు. తనతో కలిసి నటించిన హీరోయిన్స్‌లో ఎవరు బాగా సూట్ అయ్యారని అడిగినప్పుడు, సౌందర్య, రమ్యకృష్ణ, ఊహ, సోనాలి బింద్రే, రాసి పేర్లలో శ్రీకాంత్ సౌందర్యను ఎంచుకున్నారు. సౌందర్యలో ఒక ఫైర్ ఉంటుందని, ఆమె పాత్ర పట్ల అంకితభావం ఎక్కువగా చూపేవారని కొనియాడారు. తారక రాముడు సినిమాలో తాను అమాయకమైన పాత్రను చేయగా, సౌందర్య ఇంటలెక్చువల్ పాత్రను పోషించారని గుర్తు చేసుకున్నారు. షూటింగ్ సమయంలో ఒకరి నటనను ఒకరు నిశితంగా పరిశీలించుకునేవారమని, తమ నటనతో ఒకరికొకరు ధీటుగా నిలిచేవారని అన్నారు.తన కెరీర్‌లో నంబర్ వన్ చిత్రాలుగా పెళ్లి సందడి , ఖడ్గం లను శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ రెండు సినిమాలు తన కెరీర్‌లోని రెండు విభిన్న దశలను, తనలోని రెండు వేర్వేరు పార్శ్వాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఏ పాత్రకు 100% న్యాయం చేశారని ప్రశ్నించగా, తండ్రి, భర్త, కొడుకు, నటుడు పాత్రలలో తాను కొడుకు పాత్రకు ఎక్కువ న్యాయం చేశానని బదులిచ్చారు. శ్రీకాంత్ పంచుకున్న ఈ విషయాలు ఆయన వ్యక్తిత్వాన్ని, వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావాన్ని స్పష్టం చేశాయి.